

శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 06
సంచిక : 11

**నేపథ్యం:**
**అభ్యాస యోగము**

చైత్ర పౌర్ణమి
May 5, 2023

| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | నిత్య జీవన శైలిలో చేయవలసిన అభ్యాసము శ్రీ సార్ మాటల్లో విని గుర్తిద్దాం. ఈ అభ్యాసం - అవగాహన మన సద్గురుసేవకు చక్రాలై అనుభవానికి - అహంకార నిర్మూలనకు ఎలా సహకరిస్తాయో శ్రీ సార్ ఈ సత్సంగంలో చెబుతున్నారు. |



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

అథ చిత్తం సమాధాతుం న శక్నోషి మయి స్థిరమ్ ।

అభ్యాసయోగేన తతో మామిచ్ఛాప్తుం ధనంజయ

ఒకవేళ నీవు మనస్సును నా యందే నిశ్చలముగా లగ్నం చేయలేక పోతే (నీకు సాధ్యం కాకపోతే), ఓ అర్జునా, మనస్సును ప్రాపంచిక విషయాల నుండి నిగ్రహిస్తూ, నన్ను ప్రీతితో, భక్తితో స్మరించటడానికి నిరంతర ప్రయంత్నం (అభ్యాసము) ద్వారా భగవతునితో ఏకము (యోగము) సాధించుము.

## విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 3 |
| 2 | భక్తుల అనుభవాలు | 7 |
| 3 | సార్ సత్సంగం ( డైరి విషయాలు) | 14 |
| 4 | శ్రీ సుబ్బరామయ్య సార్  లెటర్లు | 16 |
| 5 | సార్ సత్సంగం | 28 |
| 6 | మహాత్ముల వాక్యాలు | 31 |



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్




శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి



సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్

## సంపాదకీయం


ఎల్లప్పుడు చేయు సాధనను అభ్యాసము అంటాము. రోజూ మనము నిద్ర లేవటం, దంతధావనం, స్నానం చేయటం, వంట చేయటం, ఆహారం తీసుకోవటం, పూజ చేసుకోవటం, నలుగురితో ఇష్టంగా, అయిష్టం గాను


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

మాట్లాడటం, ఒక్కొక్కరి మీద కొన్ని అభిప్రాయాలు పెట్టుకోవటం అనేది మనం సహజంగా చిన్నప్పటి నుండి చేస్తూ చేస్తూ అవే అభ్యాసము అయి మన అలవాట్లు గా మారి సంస్కారాలు గా రూపొంది బలోపేతం అయ్యి మన జీవితాలను శాసిస్తున్నాయి. పై చెప్పినవన్నీ చేయకూడదు మంచివి కాదు అని చెప్పలేదు. కానీ ఇవన్నీ కూడా మనకు చిన్నప్పటి నుండి అనుభవం కాక నిద్రాణమైన భావనను, పూర్ణజ్ఞానులు మహాత్ములు అనుభవజ్ఞులు తెలిపిన "అంతా భగవంతుడే, అన్ని ఆయన సంకల్పము వల్లనే జరుగుతోంది" అనే ఏకైక సత్యాన్ని మాత్రమే జాగృతం చేస్తోందో లేదో ఎవరికి వారు చూసుకోవాలి. **మనం చేసేది అంతా భగవంతుడికి నివేదనవుతోంది అనేది దృఢం అవ్వాలి.** అలా మనకు తెలియట్లేదు ముఖ్యంగా అనిపించట్లేదు అంటే మనం రోజూ చేసే పనులు మనకు ఉపయోగపడట్లేదు అని తెలుసుకోవాలి. అట్టి సత్యాన్ని అనుభవగతం చేసుకొనే అభాసానికి శ్రీ భరద్వాజ మాస్టారు, శ్రీ సుబ్బరామయ్య సార్ సూచించిన కొన్ని మార్గాలను ఇచ్చట స్మరించు కొందాము. మన సౌలభ్యము కొరకు ఈ అభాసాన్ని “ఆచరణలో చేయవలసిన అభ్యాసము”, “సంస్కారాల మార్పుకు - అలవాటుగా చేసుకోవలసిన అభ్యాసములు”, “సత్యము పట్ల నిరంతర ఎరుకను నిలుపుకొనుటకు - ఆలోచనల లో

చేయవలసిన అభ్యాసము" గా క్రోడీకరించుకొని ఈ మహాత్ములు చెప్పిన వాక్యాలు సమీకరించుకొందాము.

**ఆచరణలో చేయవలసిన అభ్యాసము:**

1. భగవంతుడు నుండి కోరేది 1. కాలము 2. మనస్సు 3. కృతజ్ఞతా భావము
2. Timetable ప్రకారం చేస్తుంటే సర్వమూ సమకూరుతుంది.
3. నిత్యకృత్యం తారుమారు చేయకూడదు.
4. నాలుగు ఆరతులు ఇవ్వటం ఇవ్వటం కనీస సాధన
5. నిత్యం కాకబలికి హృదయ పూర్వక భావంతో సమర్పించి తినటం
6. ధర్మ బోధ ఆచరణ ఉగ్గుపాలతో నేర్పించాలి. అలా అభ్యాసం చేసినది సులభంగా తొలగదు. సహజ సిద్ధ మౌతుంది.

**అలవాట్లు - అభ్యాసం**


7. సంస్కారాల మార్చే సాధన
8. బాబా కృప పొందాలంటే మన అలవాట్లన్నీ మార్చుకోవాలి. క్రమబద్ధం చేసుకోవాలి.
9. ఏ పనైనా ఒక్కొక్క సారి చేసే కొద్దీ అది మరింత బలపడుతుంది. పలకపై బలపం గీసి రుద్దే కొద్దీ మరింత పెద్దది అయినట్లు. అది వదిలించుకోవటం మరింత కష్టం అవుతుంది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్గాస్వామి

---

**ఆలోచన - అభ్యాసం**

10. ఒక్కొక్కసారి ఆ భావం వహించినప్పుడల్లా అది బలపడి వదిలించుకోవడం ఎంతో కష్టం అవుతుంది. అందుకే భగవంతుని తప్ప మరో చింతిన - ఆలోచన పాపంగా పరిగణిస్తారు సూఫీలు.

11. నీటి రూపంలో - గాలి రూపంలో - పంచభూతాల రూపంలో భగవంతుని అండ అనుగ్రహం మనకు ఎప్పుడూ ఉంటుంది. అది గుర్తిస్తే సంతోషము రూపంగా, గుర్తించకుంటే చింత, దిగులు, భయాల రూపంలో కూడా ఆయన తోడే ఉంటుంది.

12. చేసే అన్ని పనులు - (పై) అన్ని రూపాలలో నీవే ఉండి చేయిస్తున్నావు అని నిరంతరం ఎరుకను అభ్యాసం చేయాలి.

13. "అతనికి నాకు పడదు అని, ప్రసాదం తీసుకోను" అన్న వానితో "బాబా ఎవరికి - ఎవరు శత్రువులు? అంతా ఒక్కటే! నీలో నేను ఉన్నాను. నీవు నాలో ఉన్నావు. ఇలా నిరంతరం భావన చేస్తుంటే అదే అనుభవం అవుతుంది." ధ్యానం వలన మనస్సు స్థిరం అవుతుంది. చైతన్యఘనత బ్రహ్మసమరసత సిద్ధిస్తుంది.

14. "ఆలోచన లేకుండా ఉండటమే సాధన". "Live at the Present Moment" అనేది మనం సాయికి విన్నవించు కోవలసిన ప్రార్థన.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ ధగ్గాస్వామి

---

🙏*******సద్గురు దేవా శరణం శరణం ********🙏

## భక్తుల అనుభవాలు

**శ్రీ సుబ్బరామయ్య సార్ సాంగత్యము - సన్నిధి వలన కలిగిన మార్పు గూర్చి ప్రసాద్ ఇలా పంచుకుంటున్నాడు.**

- ప్రసాద్ కు చిన్నప్పటి నుండి ఉన్న అతిగా తినే అలవాటుని మార్పించారు.
- ప్రసాదు కు కృతజ్ఞత అనేది నేర్పించింది సుబ్బరామయ్య సార్!
- ప్రసాదు అనవసరంగా మాట్లాడుతున్నాను అని సార్ కి చెప్పినప్పుడు సార్ ముక్కు నోరు మీద వేలు వేసుకుని అలా చేస్తే ఎంత శక్తి నష్టపోతున్నాము అని అన్నారు. అప్పటినుండి అనవసరపు బాతాకాని ప్రసాద్ చేయకుండా కాపాడుతున్నారు.
- ప్రసాదు ఉద్యోగం చేరిన మొదటి నెలలలో క్యాంటీన్లో బాకాతాని కొడుతూ ఉంటే అలా చేయకూడదు అని చెప్పి తీసేశారు.

**శ్రీ సుబ్బరామయ్య సార్ సాంగత్యము - సన్నిధి వలన కలిగిన మార్పు గూర్చి సాయి ఇలా పంచుకుంటున్నాడు.**

- సాయికి తిండిలో అతిగా తినటము - లేకుంటే పూర్తిగా మాని వేయటము (అతి - లేదా - మరీ మితి) సంస్కారము శ్రీ సార్ వాచిక,

మానసిక, దైవిక సూచనలు - అనుభవాలతో  మార్పు తీసుకు వచ్చి ఆహార విషయము క్రమ బద్దం చేయటం.

- దేనిగూర్చి అయినా ప్రయత్నం చేసి సద్గురునికి వదలటము - అతిగా ప్రయత్నము చేసి భాధ పడే సంస్కారము నుండి సద్గురుని పై విశ్వాసము - సమర్పణ చేసేట్లు హృదయగతం చేసారు.
- ఆహార నియమము - పై విశ్వాసము కలిగించి అలవాటు చేసి పాటింప చేయటం - క్రమ బద్దం చేయటము - ఆహార నియమ పాలనల వలన కలిగే సంతృప్తి అనుభవింప చేసి - ఆరోగ్యము ప్రసాదించి నడిపించటం.
- సమాధి తరువాత కుడా వారి ప్రత్యేక అనుగ్రహంతో రోజూ (లఘు) పూజ దైనందిక ప్రార్ధనగా అలవాటు చేయటం.
- నిష్కామ కర్మ యొక్క ఔన్నత్యాన్ని తెలిపి - చేయించటం, చేయాలి అన్న సంస్కారాన్ని కలిగించటం.

**వై ఉమామహేశ్వర్ గారు, అనంతపురం, వారి అనుభవాలను ఇలా పంచుకుంటున్నారు:**

నా పేరు వై ఉమామహేశ్వర్. మాది అనంతపురం. నాకు గొలగమూడి ప్రధమ దర్శనం 2003లో అయింది. నేను దర్శనానికి ముందే శ్రీ పెసల సుబ్బరామయ్య మాస్టర్ గారు రచించిన అవధూత లీల అనే గ్రంథం మూడు సప్తాహాలు చేసిన తర్వాత గొలగమూడి దర్శించాను. అటు తరువాత


2004లో మేము గొలగమూడికి సైకిల్ యాత్ర చేసి వచ్చాం. అప్పుడు సుబ్బరామయ్య మాస్టర్ గారి గురించి నేను విచారించాను ఆయన దర్శించాలని. వారు సాయంకాలము బ్రహ్మంగారి గుడిలో సత్సంగం చేస్తారు, అప్పుడైతే ఫ్రీగా మాట్లాడగలరని చెప్పారు కొంత మంది. అదే విధంగా మేము గొలగమూడిలో బ్రహ్మంగారి గుడిలో సత్సంగం జరుగుతుండగా వెళ్లాం. అక్కడ సుబ్బరామయ్య సార్ గారు పుస్తకం చదువుతున్నారు. ప్రధమంగా వారిని అక్కడ దర్శించాం. వారు చాలా నిరాడంబరంగా వున్నారు. మేము సుబ్బరామయ్య సార్ గారిని ఒక సాధకుడుగా గుర్తించాము. మేము గొలగమూడికి వెళ్ళినప్పుడు అలా వారిని దర్శించే వారం. కానీ ఏమీ మాట్లాడే వాళ్ళం కాదు. కానీ మాస్టర్ గారు ఒకసారి దర్శించినప్పుడు మాది అనంతపురం అని చెప్పగానే మాకు ఇలా చెప్పారు: “అనంతపురం నుండి శేష సాయి రాజు అని ఒకరు వచ్చారు, వారి వెంట ఒక అబ్బాయిని కూడా తెచ్చారు, ఆ పిల్లవాడిని నాకు(సుబ్బరామయ్య సార్ కు) పరిచయం చేస్తూ ఈ పిల్లవాడు డైరెక్ట్ గా దేవునితో మాట్లాడుతాడు అని చెప్పారు. అప్పుడు నేను ఒక చిన్న పరీక్ష పెట్టాను. ఒక చీటీ రాసుకొని మడిచి నా చేతిలో ఉంచుకున్న. అప్పుడు ఆ అబ్బాయిని అడిగాను. నాకు సమస్య ఉంది. ఆ సమస్య ఏంటో ఈ చీటీ లో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్మాస్వామి

రాసి ఉంచాను, ఈ సమస్యకు పరిష్కారం దేవుడిని అడిగి చెప్పగలవా అన్నాను. ఆ పిల్లవాడు ఏదేదో చేసి చాలాసేపు తర్వాత వెంకయ్య స్వామి గుడికి 108 ప్రదక్షిణాలు చేస్తే నీ సమస్య తీరుతుంది అన్నాడు. అప్పుడు నేను నా చేతిలో ఉన్న చీటీ తెరిచి చూయించాను. ఆ పిల్లవాడు నెవ్వరుపోయాడు. విషయం ఏమంటే అందులో నా డేట్ అఫ్ బర్త్ ఎంత.! అని రాశాను. అప్పుడు నేను అడిగా 108 ప్రదక్షిణలు చేస్తే నా డేట్ అఫ్ బర్త్ నాకు తెలుస్తుందా అని! ఆ పిల్లవాడు చిన్న పోయాడు. వెంటనే నేను అయ్యా రాజు ఇంకొకసారి ఇలాంటి వాళ్ళను నా దగ్గరికి తీసుకురావద్దు అని చెప్పేసాను అన్నారు". ఆ తర్వాత శ్రీ సుబ్బరామయ్య సార్ గారు సమాధి చెందారు.

గొలగమూడికి వచ్చినప్పుడల్లా వారి సమాధి దర్శిస్తూ మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల దాకా సార్ గారి సమాధికి ప్రదక్షణం చేసేవాడిని. అలా 11 రోజులు చేశాను. మధ్యలో వారు నాకు స్వప్న దర్శనం ఇచ్చారు. సుబ్బరామయ్య సార్ గారు అనంతపురం జిల్లా నూతిమడుగు అను మా స్వగ్రామంకి సైన్ క్లాత్ బనియన్ వేసుకొని సాధారణమైన ప్యాంటు తొడుక్కొని తెల్లని గడ్డం తెల్లని జుట్టుతో మొహం నల్లగా మెరిసిపోతూ వచ్చారు. వారి వెనుక వరుసగా పదిమంది. అలా నాలుగు వరుసలు అనగా

40 మంది ఉన్నారు. మా ఊర్లో ఒక వైశ్యుల ఇంటి దగ్గరికి వచ్చారు. ఆ ఇంటి ముందు ఆవరణంలో అక్కడ సార్ గారు, పరివారము అందరూ కూర్చున్నారు. వారిని చూడడానికి మా ఊరు అందరూ వచ్చి చూస్తున్నారు. నేను అందరితోనూ సుబ్బరామయ్య సార్ అంటే వారే అని చూపిస్తున్నాను. కానీ సార్ గారు ఎవరితో మాట్లాడలేదు. అక్కడ చాలా సేపటి వరకు ఉండి వెళ్లి పోయారు. ఆ విధంగా నాకు మొదటి స్వప్నదర్శనమిచ్చారు.

నేను మాస్టర్ గారి బోధామృతం పారాయణ చేస్తున్నప్పుడు మొదట భరద్వాజ మాస్టర్ గారు స్వప్న దర్శన మిచ్చారు. అటు తర్వాత సుబ్బరామయ్య సార్ గారు స్వప్నంలో మా ఇంటికి వచ్చారు. నేను మేడ పైన లైబ్రరీలో ఉన్న పుస్తకాలు చూస్తూ ఉన్నాను. మా పిల్లలు డాడీ సుబ్బరామయ్య  సార్ గారు వచ్చారు మీకోసం అన్నారు. నేను వెంటనే ఒక పుస్తకం తీసుకొని సార్ తో  పుస్తకం చదివిద్దామనుకున్నా. నేను కిందికి వచ్చేలోపు సార్ గారు వెళ్లిపోయారు. అటు తర్వాత మాస్టర్ గారి బోధామృతం పూర్తి అయ్యే రోజు నేను భరద్వాజ మాస్టర్ గారిని స్వప్న దర్శనం కోరాను. కానీ వారికి బదులుగా సుబ్బరామయ్య సార్ గారు నాకు స్వప్న దర్శనమిచ్చి చిరు మందహాసంతో నా వైపు చూస్తూ ఉన్నారు. నేను భరద్వాజ్ మాస్టర్ గారి దర్శనం కోరగా సుబ్బరామయ్య సార్ గారు దర్శనం

ఇవ్వడం అంటే **సుబ్బరామయ్య సార్ గారు, భరద్వాజ మాస్టర్ గారు, వీరు ఒక్కటే అన్నమాట**. అటు తర్వాత మార్చి నెల 2023 లో టీం గొలగమూడి సత్సంగంలో శనివారం రాత్రి జరిగిన సత్సంగంలో శేషు గారు నాకు తెలిసిన మాస్టారు పుస్తకం చదివి వినిపిస్తున్నారు. అందులో భరద్వాజ్ మాస్టర్ గారు పడుతున్న కష్టాల గురించి, ఇతరులు అనుకున్న మాటలను శ్రీ సుబ్బరామయ్య సార్ గారు బాధతో మాస్టర్ గారి వద్దకు వెళ్లి సార్ అందరూ మిమ్మల్ని ఆయనకేమీ ఒకరు కూరలు ఇస్తారు మరొకరు అన్నం తెచ్చిస్తారు జరిగిపోతుంది కదా అంటూ హేళన చేస్తున్నారు. నాకు బాధగా ఉంది సార్ అన్నప్పుడు భరద్వాజ మాస్టర్ గారు "అయ్యా! అందరికీ ఇచ్చేది ఆ సాయినాథుడే. అలాగే నాకు వారు ఇస్తారు. అలా ఇవ్వలేదు అనుకో మా కులవృత్తి ఉంది కదా!!! భిక్షాటన అన్న సన్నివేశం ఆ రోజు సత్సంగంలో చర్చించుకున్నాము" ఆ రోజు సత్సంగం చాలా బాధాకరంగా ఉంది. నేను అదే తలచుకుంటూ నిద్రపోయాను. ఆ రోజు రాత్రి శ్రీ సుబ్బరామయ్య మాస్టర్ గారు నాకు స్వప్న దర్శనం ఇచ్చి నా వైపే చూస్తూ చాలాసేపు నవ్వారు. నా బాధ అంతా పూర్తిగా తొలగిపోయింది. మొదట నేను సుబ్బరామయ్య సార్ గారిని ఒక సాధకుడు గానే భావించాను. ఆయన ఒక గొప్ప భక్తుడు అన్న భావంతో వారి సమాధికి 11 రోజులు ప్రదక్షిణ చేశాను.

మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంకాలం ఐదు గంటల వరకు. మరొకసారి 13 రోజులు ప్రదక్షిణ చేశాను అటు తరువాత 12 రోజులు ప్రదక్షణ చేశాను. తర్వాతనే ఆయన నాకు ఈ విధంగా స్వప్న దర్శనమిచ్చారు. వారు కూడా మహాత్ములని తెలియపరిచారు. నేను అలా ప్రదక్షిణాలు చేసేటప్పుడు కొంతమంది నన్ను అడిగారు నువ్వు సార్ సమాధికి ప్రదక్షిణ చేస్తున్నావే ఆయనంటే ఎందుకంత నమ్మకం అని. అప్పుడు నేను అన్నాను సారు గొప్ప సాధకుడు, వెంకయ్య స్వామి భక్తుడు, చాలా ఆచరించి చూపించారు కాబట్టి ఎంతోమందికి ఆదర్శప్రాయలైనారని చెప్పాను. తరువాత వారు సద్గురువు అని స్వప్నాల ద్వారా నాకు తెలియపరిచారు.

మరొక విషయం శ్రీకాకుళంకు చెందిన మురళి అనే ఒక అబ్బాయి ఎప్పుడూ గొలగమూడికి వస్తూ శ్రీ సాయి మాస్టర్ నిలయంలోనే ఉంటారు. ఈ మురళి 52 శ్లోకాలు తో కూడిన శ్రీ వాసుదేవానంద సరస్వతి స్వాములవారు రచించిన గురు చరిత్ర పారాయణం చేశాడు. ఆరోజు రాత్రి స్వప్నంలో ఈ మురళి నదీ స్నానానికి వెళ్లి స్నానం చేసి వస్తున్నారు. వారికి ఎదురుగా సుబ్బరామయ్య సారు నదికి వెళుతున్నారు స్నానం చేయడానికి. మురళి గమనించకుండా ముందుకు వెళ్ళిన తర్వాత అరే సుబ్బరామయ్య

సార్ లా ఉన్నారు అని వెనక్కి తిరిగి వచ్చి చూస్తే నిజంగానే సుబ్బరామయ్య సారే  వెంటనే వారికి పాదాభివందనం చేశాను. వారు నా తల మీద చేయి పెట్టి ఆశీర్వదించారు అని చెబుతూ **గురుచరిత్ర పారాయణ చేస్తే సుబ్బరామయ్య సార్ గారు స్వప్న దర్శనమిచ్చారంటే వారు కూడా సద్గురువేనని ఈ స్వప్నం ద్వారా నాకు రుజువయింది** అని నాకు చెప్పారు.

## సార్ సత్సంగం (ప్రసాద్ డైరీ)

18-4-2004

- లక్ష్మక్కను అమ్మ అనాలో, అక్క అనాలో అని మధ్యాహ్న ఆరతి చేస్తున్నప్పుడు అనిపించింది. ఆరతి తర్వాత సార్ పని చేస్తూ లక్ష్మక్కకు ఇవ్వు అని మూడు సార్లు చెప్పారు. అక్క అని అనమంటున్నారనిపించింది.
- ఆరాధన అంటే స్వామికి కృతజ్ఞత చెప్పుకోవడం. మనసులో ఉన్న ప్రేమని బయటకు వ్యక్తంచేయాలి లేకపోతే విశ్వాసం అణగారిపోతుంది.
- స్వామి గూర్చి చదివి వినిపించాలి.

9-5-2004

- గొలగమూడి కి రావటమే వైద్యం.
- సార్ నన్ను చూసి ఇతను ప్రతివారం గొలగమూడి వస్తున్నాడు అని అన్నారు.
- అమ్మలుకి (ప్రసాద్ చెల్లెలు) మంచి సంబంధం కుదురుతుంది అని చెప్పారు.

31-5-2004

- ప్రతిరోజు కనీసం ఐదు పది నిమిషాలు మనకు సద్గురువు ఎంత మేలు చేశాడు ఎన్ని విధాల రక్షించారు అని మనస్ఫూర్తిగా గుర్తు చేసుకోవాలి.
- ముందర అనుభవించాలి తర్వాత చెప్పకుండా ఉండలేము.
- భగవంతుడు మన నుండి కోరేది మన మనసు-కాలము మాత్రమే మిగిలినవన్నీ ఆయన దయవల్ల జరిగింది అనే గుర్తింపు కోసమే.
- వెంకయ్య స్వామి ఎక్కడ ఉన్నాడు ఆయన చైతన్యరూపలై మనం చేసే పనులు ఆలోచనలన్నీ అబ్జర్వ్ చేస్తూ ఉన్నాడు. మరియు రెస్పాన్స్

ఇస్తున్నారు. ఉదాహరణకు పక్షవాతము వచ్చిన అతను మనసులో స్వామికి నివేదించగానే అతను మంచం మీద ఎవరి సహాయం లేకుండా లేచి కూర్చున్నాడు.

4-7-2004

- మన పని ఎవరు చేయలేనంత బాగా చేయగలగాలి. అలా చేస్తేనే స్వామిని సంతృప్తి పరచగలుగుతాము.
- పుణ్యం బాగా ఎక్కువగా ఉంటేనే సత్సంగాన్ని ఉపయోగించగలుగుతాము. మరియు సత్పురుష సాంగత్యం కూడా ఉపయోగించగలుగుతాము. లేకపోతే సత్సంగం సత్పురుష సాంగత్యం ఎలా ఉపయోగించగలుగుతాము.
- పుణ్యం సంపాదించడానికి పూజ చాలా ముఖ్యమైనది.
- ఉదయం నిద్ర లేవగానే సద్గురువుని మనస్ఫూర్తిగా ప్రార్థించాలి వీలైన ఎంతసేపు, క్రమం తప్పకుండా.

# శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు

## లక్ష్మి గారి కి : సత్సంగం నిర్వహించే విధం, గర్వం లేకుండడమంటే

గొలగమూడి


పూజ్యులైన లక్ష్మిగారికి పె. సుబ్బరామయ్య నమస్కారములు. మీరు పెద్ద పెద్ద మాటలతో నన్ను సంభోదించడం మానమని ప్రార్థిస్తున్నాను. సాయి స్వరూపులని ఒంగోలు వారు శ్రీ బషీర్ బాబాగారిని సంభోదించారు. ఆ రోజే శ్రీ బషీర్ బాబా గారి ఎదుట వారిని మనం అట్లా సంభోదించడం తప్పని శ్రీ మాష్టారు గారు చెప్పారు. ఇక 3 గం||లకు పైగా సత్సంగం వలే కాలక్షేపం జరిగింది. శ్రీ బషీర్ బాబా గారు కుర్చీలో కూర్చునుంటే మాష్టారు గారు నేలపై పరచిన చిరిగిపోయిన టార్పాలిన్ పై ఆశీనులై తన వాదన సాగించారు. ఆ వాదన విన్న విజ్ఞులకు, గట్టి సాధకులకు వీనులవిందైన పండుగైంది. బషీర్ బాబా వెళ్ళేటప్పుడు శ్రీ మాష్టారు కనీసం నమస్కారము కూడా చేయలేదు. అక్కడున్న శ్రోతలలో వారిని కూడా ఒక శ్రోతగా మాత్రమే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దుర్గాస్వామి

భావించారు. ఆ సభలో మీరున్నారా? ఉంటే గుర్తు తెచ్చుకోండి. లేకుంటే కావాలంటే మరొక లెటరు వ్రాస్తాను.

**మీ లెటరులో గురుభక్తి కలిగి ఉండాలని, శిష్య ధర్మాలను వివరించమని అడిగారని తలంచుచున్నాను. గురువు ఎడల భక్తి కలిగి ఉండడము గురుభక్తి.** గురువు అంటే పిల్లల చేత సిగరెట్లు తెప్పించుకొని వారిముందే సిగరెట్లు తాగేవారు గురువులని భావించడం పొరపాటు. ఇలాంటివే మరెన్నో చేస్తున్నారు ఈనాటి జీతాల గురువులు. అయితే శ్రీ మాస్టారు కూడా మా చేత సిగరెట్లు తెప్పించుకొని మా ముందే తాగేవారు కదా! శ్రీ మాస్టారు ఆచరించి చూపిన దానిలో కోటివంతు కాదు కదా ఇంకా తక్కువ భాగమైనా ఆచరించని వారిని గురువులని తలచకూడదు. **గురువంటే విశ్వచైతన్యమే తానన్న అనుభవజ్ఞానం గల్గిన మహనీయుడు. మన శరీరం పై ఎక్కడ చీమ పారాడినా మనకు తెలుస్తుంది. అట్లాగే ఈ విశ్వంలో ఎక్కడేమి జరుగుతున్నా వారికి తెలుస్తుంది. అట్లాగే జరిగి పోయినది, ఇక జరగబోయేది తెలుస్తుంది. మన శరీరం మీది చీమను మనం వదిలించుకోవాలంటే చేతులతో అనేక ప్రయత్నాలు చేయాలి. విశ్వంలో ఎక్కడేమైనా వారి సంకల్పంతో చేయగలవారే నిజమైన గురువు. గురువులు అజ్ఞానం పోగొడతారట. ఎవరికి పోగొడతారు? నాలాగ తిని**

**నిద్రపోయేవాళ్ళాకా? తగిన విధంగా కృషిచేసి వారి కృపను పొందిన వారికి అజ్ఞానం పోగొడుతారు. అంతేగానీ అందరికీ కాదు.**

**రెండవ పదం - భక్తి. భక్తి అంటే ఏమిటో భగవద్గీతలో ఒక అధ్యాయమంతా అదే పేరుతో చెప్పబడింది. "అద్వేష్టా సర్వభూతానీ" -** నేటి కలికాల వేషాలే గాక ఈ గుణాలు కూడా అలవర్చుకోవాలట. శ్రీ స్వామి వారు, శ్రీ సాయి, శ్రీ మాష్టారు ఈ వేషాలు వేసుకోలేదు. సంపూర్ణమైన భక్తి యోగం అంతా వారి ఆచరణలో తొంగి చూచింది. మనం ఆ భక్తి యోగాన్ని ఆచరిస్తేనే ఆ పదమునకు కొంతైనా న్యాయం చేకూర్చగలుగుతాము. ఈ ఆచరణలో నీవు బికారివి కావద్దు. నీ భావన ముఖ్యం అన్నారు శ్రీ మాష్టారు. గనుక ఎవ్వరూ భయపడనక్కరలేదు.

**నిజమైన గురుతత్వమంటే భగవంతుడేనన్నమాట. ఈ భగవంతుని గూర్చి నిరంతర చింతన చేస్తూ మనసులోనికి చెత్తను చేరనీయకుండా జాగ్రత్త వహిస్తే ఆ విశ్వగురుడు మన మనసులో ఇంతకు మునుపే పేరుకొని యున్న చెత్తను తగల పెట్టేస్తారు. నిరంతరం పరుగులు పెట్టి ఎక్కడ ఎక్కడ ఉండే చెత్తను పోగేసుకొని తనకు చుట్టుకోకుండా మనసు పరి శుభ్రంగా ఉంచుకునేందుకు అనంత కోటి మార్గాలలో కొన్ని** నమకము, చమకము, పురుష సూక్తం, శ్రీ సూక్తం, అన్ని సూక్తాలు, పూజ, స్తోత్రములు,

**పారాయణ, నామస్మరణ, ధ్యానం.** ఇవన్ని ఏమి చెబుతున్నాయి? ఇవన్నీ ఇందుగలడందులేడని సందేహము వలదు అన్న ప్రహ్లాదుని వాక్యానికి ప్రతిరూపాలు. అష్టోత్తరమైనా, శతనామాలైనా ఆ విశ్వ చైతన్యాన్ని వివరిస్తూ వర్ణిస్తూ ఉంటాయి.

నిర్గుణం, నిష్కలం, నిత్యం, నిర్వికల్పం, నిరంజనం అయిన ఆ విశ్వగురుని భావన చేస్తూ మనసును నిర్బంధించకుండా కదిలించడమే. కదలికే లేకుంటే గట్టెక్కామన్నమాటే. బోటురాయి మీద అద్దంపెట్టి చూడడమంటే ఇదేనని శ్రీ మాష్టారు చెప్పేవారు.

**గనుక గురువంటే విశ్వచైతన్యమని భక్తి అంటే, భక్తియోగ ఆచరణని తెలుసుకొని క్రమంగా అభ్యాసం చేయడమే. అలాంటి అభ్యాసానికి సత్సంగం, సద్గ్రంథపఠనం ఎంతో ముఖ్యము.** సత్సంగంలో మాట్లాడడం బాబా మనకిచ్చిన పని. దాన్ని చక్కగా నిర్వర్తించి బాబా గారిని మెప్పించాలి. అప్పుడే మనం "మీరెక్కడుంటే అక్కడ సత్సంగం చేయండి, అదేనాకు లక్షలిచ్చినట్లు" అన్న శ్రీ మాష్టారి మాటను మనం ఆచరించినట్లవుతుంది. **నాకు రాసే పని ఇచ్చారు. మీకు చెప్పే పని ఇచ్చారు. వాటిని మనం**

**సక్రమంగా చేయడమే మన డ్యూటీ. అదే గురు భక్తి,** నాకు గర్వం వస్తుందేమో నేను ఆ పని చేయను లేబ్బా అనడం గురుభక్తి అవుతుందా? గర్వం మనలో చేరకుండా చూచుకోవాలి. అది ఎవరికి వారే చూచుకోవాలి. ఎదుటి వారు ఏమన్నా మనకు లెక్కలేదు.

మాష్టారు చాలా గర్విష్టి అన్నవారు లేకుండా పోలేదు, నా ముందే అన్నారు. అసలు గర్వమంటే ఏమిటో ఆ అన్నవారికి తెలిసి చావదాయె! మనమేమి చేస్తాం. బషీర్ బాబా గారిని కుర్చీలో కూర్చో బెట్టి తాను చాపపై కూర్చున్నారే, అదే వారి ఆచరణలోని గర్వరాహిత్యం.

ఒంగోలులో గాలి శేషగిరిరావుగారు ఉపన్యసిస్తుంటే, మాష్టారిని బలవంతం మీద కుర్చీలో కూర్చోబెడితే కాదనక కూర్చున్నారు. కానీ తనకు సుఖంగా ఉందని అందరితో పాటు నేలపై కూర్చున్నారు, ఆ తర్వాత. శ్రీ గాలి శేషగిరిరావు గారు చాలా గొప్ప వక్త. వేలమందిని మంత్ర ముగ్దులను చేసే వాగ్ధాటి. అలాంటి మహనీయుడు శ్రీ మాష్టారి పాదములకు నమస్కరించి

మేము వాచస్పతులము మీరు అనుభవైకవేద్యులు అని వారి పుట్టినరోజు పండుగ సభలో శ్రీ మాష్టారి పాదములకు నమస్కరించారు.

**ఇట్లాగే ఆహంకారమంటే ఏమిటో, నిరహంకారమంటే ఏమిటో వారి దగ్గర నేర్చుకోవాలి. అవసరమైనప్పుడు నిర్భయంగా తగిన సమాధానం చెప్పాలి గానీ అవతలివారు అహంకారము అనుకొంటారని మాట్లాడకుండా ఉండకూడదు.** ఒక అధికారితో "నేను చక్కగా నా డ్యూటీ చేస్తున్నానో లేదో నిర్ణయించే అధికారం బాబాకొక్కరికే ఉంది", అన్నమాట వారి నోటిగుండా వచ్చినప్పుడు - ఈయన చాలా గర్విష్టి అని ఆ ఆఫీసరు అనుకుంటే నష్టమేమైంది. అలా అనరనుకో (శ్రీ మాష్టారు అన్నమాట) అప్పుడు మాష్టారు ఆ ఆఫీసరుకు భయపడినట్లే మరి. “అభయం సత్వ సంసుద్ధి:” అన్న గీతావాక్యము ఆచరించినట్లు అవుతుందా?  అభయం అంటే భయం లేకుండా ఉండుట గదా! గనుక గర్వం మనకు ఉందో లేదో బాబాకు తెలుసు.

**సత్సంగంలో ప్రతి విషయము వివరించుకోవడం చాలా అవసరం. ఎవరైనా దానిని సవరించే స్వేచ్ఛ మనం వారికిస్తుండాలి. వారు చెప్పే సద్భావాన్ని మనం తీసుకోగలగాలి, మనం చెప్పే దానిలో సరైన భావం రాకుంటే.**

**సత్సంగంలోని అలాంటి వారి చర్యకు మనం అభినందించాలి. అది గర్వం లేకుండడమంటే అని నా భావం, మీరేమంటారు?**

దయచేసి నన్ను సాయిస్వరూపులని సంబోధించ వద్దని ప్రార్ధన.

మనందరిని సాయి అనుగ్రహించాలని ప్రార్ధన.

నమస్కారములతో

పె. సుబ్బరామయ్య

**-------- సద్గురు దేవా శరణం శరణం --------**

## <u>24-04-1997 న రాజకుమార్ కు : సంపాదన, మహాత్ముల సన్నిధి</u>

గొలగమూడి

24-04-1997

Dear Rajkumar!

శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా నీకుండాలని ప్రార్థిస్తూ పె. సుబ్బరామయ్య వ్రాయడం. నీ letter చేరింది. **శుభం, చక్కగా ఉద్యోగం చేస్తూ అది భగవంతుని సేవగా భావించి చేయి.**


అహం వైశ్వానరో భూత్వా – అనే శ్లోకంలో (భగవద్గీత) ప్రాణులందరి ఆకలిని నేనై, వారు భుజించు నాలుగు రకముల ఆహారమును జీర్ణము చేయుచున్నాము అని చెబుతారు. **గనుక మనము సంపాదించేది ఎందుకు? ఆకలిని తృప్తి చేయుటకు, అంటే ఆ పరమాత్మను సేవించుటకు**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**అని అర్థము.** కనుక మనం చేసే ప్రతిపని ఆకలి కొరకే? **గనుక పరమాత్మ సేవయే అవుతుంది. మన భావం ప్రధానం అన్న మాట. "కష్టపడి పనిచేయి, దేవుని నామం ఉచ్చరించు" ఇది శ్రీ సాయినాధుని ఆజ్ఞ. నిత్యం హృదయపూర్వక పూజ, పారాయణ చేసుకుంటూ సిటీలో అడ్డ తిరుగుళ్ళు** మానివేస్తే **బోలెడంత టైం కలిసి వస్తుంది.** వీలున్నప్పుడంతా చార్మినార్ ఏరియాలోని గౌళిపుర గాంధిబొమ్మ దగ్గర బోరింగ్ శ్రావణకుమార్ గారి ఇంటిలోని **శ్రీ శ్రీ నాంపల్లిబాబాగారి సన్నిధిలో సాధ్యమైనంతసేపు గడుపు. Holiday రోజు అన్ని ప్రోగ్రామ్లు మానుకొని శ్రీ శ్రీ నాంపల్లిబాబాగారి సన్నిధి వదలకుండా కూర్చోవటం అలవాటు చేసుకో**. సాయినాధుడు నిన్ను కరుణించి Hyderabad పంపారు. శ్రీ శ్రీ నాంపల్లిబాబాగారివంటి **మహాత్ముల సన్నిధి అందరికి లభించదు. ఆ సన్నిధి సద్వినియోగం చేసుకో**. "నిప్పు దగ్గర కూర్చొని నా గుడ్డలతడి ఆరబెట్టమని ప్రార్థించనక్కర లేకుండానే తడి ఆరిపోతుంది. అట్లాగే **మహనీయుల ప్రత్యక్ష సాన్నిధ్యంలో కూర్చున్న మాత్రాన మన సాధనతో నిర్మూలించుకోలేని దుష్టసంస్కారాలు వాటంతట అవే కడిగి** వేయబడతాయి **అని పూజ్య శ్రీ భరద్వాజ మాస్టారు చెప్పారు**. అందుకే నన్ను శ్రీ వెంకయ్యస్వామి వారి సన్నిధి వదిలిపెట్టవద్దని పదే పదే చెప్పారు. గనుక నీవు ప్రస్తుతం శ్రీ నాంపల్లిబాబాగారిని వదిలి పెట్టవద్దు. వీలుంటే ఆ ప్రాంతంలో రూమ్ తీసుకొని ఉంటే నిత్యం వారి సన్నిధి లభిస్తుంది.

శ్రీ స్వామి వారి భక్తుల కొరకు వెతకవద్దు, వారికై వారే పరిచయం అవుతారు. శ్రీ నాంపల్లిబాబాగారే నీకు సర్వస్వం అనుకో. మాస్టర్ గారు

1979 లో చెప్పిన మాటలు 16-04-97 సాయిబాబా పత్రికలో వేస్తారు. అది చదువుకో. నీకు సాయిబాబా పత్రిక రాకుంటే కష్టములోనైనా సంవత్సర చందా కట్టి సాయిబాబా పత్రిక తెప్పించుకో. అన్నిపత్రికలూ దాచిపెట్టు. అవి వెల కట్టలేని ఆణిముత్యాలు. మాస్టర్ గారి చరిత్ర రిలీజ్ అయింది. హైదరాబాదు కూడా వస్తాయి.

చింతా లక్ష్మినారాయణ, 5-1/10, 6 New Maruthi Nagar, Kothapet, హైదరాబాద్ – 500035. వీరు మన దమ్మపేట శ్రీరామశాస్త్రి, లక్ష్మక్కగారి బంధువు. వీరిని కలుసుకో. **నీవు ఎక్కడ వున్న నిత్యం ½ గంట పిల్లలతోనైనా సత్సంగం చేస్తుండు. Rolling stone gathers no mass. తిరుగలికి ఏమి అంటుకోదు అని సామెత ఉంది. తిరిగినందున ఏమీ ప్రయోజనం లేదు. లోకం నుండి పకడ్బందీగా బయటపడి మన డ్యూటీ, పూజ, పారాయణ, సత్సంగం, శ్రీ నాంపల్లిబాబాగారి సన్నిధిలో నీ కాలం సద్వినియోగం చేసుకో. మనం మన శ్వాసలు ఆగిపోయాక ఏమీ చేయలేము. ఆగకముందే ఏమైనా చేయగలిగింది**. లెటర్ వ్రాస్తుండు. నీ సందేహాలకు జవాబు వ్రాస్తుంటాను. ప్రతి జాబులో అడ్రస్సు వ్రాయి.

ఆశీస్సులతో

పె. సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

## 07-11-2001 న: ఆలోచన–ఆనందమయ జీవితం–ధర్మమే భగవంతుడు

గొలగమూడి, 07-11-2001

డియర్ సర్,

కాలాన్ని బట్టి ధర్మాలు మారుతాయి. ఆ రోజులలో బ్రహ్మచారి ధర్మాలు అలా ఉండేవి.  ఈ  రోజులలో అందరూ అలా నడచుకోవటం కుదరదు. గురువు చెంత వేదాధ్యయనం చేయడం, సమావర్త హోమం చేయడం ఈ రోజులలో అందరికీ సాధ్యం కాదు. కానీ ప్రతివారు ధర్మబద్ధంగా నడచుకోవడం  అనే ధర్మం ఆదరణపూర్వకంగా  ఆచరించినట్లయితే  వారి జీవితాలు ఎంతో ఆనందంగా ఉంటాయి.

**మన ఆలోచనలు, పనులు, మాటలు అనుక్షణం భగవంతుడు సాక్షీభూతుడుగా రికార్డు చేస్తున్నాడనే సత్యాన్ని సంపూర్ణంగా నమ్మి నడుచుకోవాలి**. ఆ అమ్మాయి విషయంలో నీవు తప్పుగా భావన చేసివుంటే ఆ తప్పును క్షమించమని బాబాను ప్రార్ధించు. నీవు చేసిన తప్పుకు ప్రాయశ్చిత్తంగా వరుసగా రెండుపూటలు భోజనం చేయకుండా ప్రార్ధనలో ఉండు. ఆ కరుణామయుడు క్షమిస్తాడు. ఆమెకు నిజంగా వివాహమైనదని ఈ పాటికి తెలిసిపోయి ఉంటుంది కదా? **ఆనందమయమైన జీవితం కావాలని కోరుకోవడంతో సరిపోదు. మానసికంగానూ, క్రియారూపంలోనూ, వాచకరూపంలోనూ ధర్మ బద్దంగా అనుక్షణం జీవించడం అలవాటు చేసుకోవాలి. ఆమె మన చెల్లెలే అయివుంటే మరొకరు నీలాగ ప్రవర్తిస్తే నీకెలా ఉంటుందో ఆలోచించు. గనుక మరలా అలాంటి పొరపాటు చేయనని బాబాకు చెప్పుకో. మరొకసారి పొరపాటు పడకుండా నడచుకో. ధర్మమే జగతికి మూలం. ధర్మమే భగవంతుడు.**

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

## రాజ్ కుమార్ గారికి : సాయికృప పొందటానికి సూత్రములు

గొలగమూడి

డియర్ రాజ్ కుమార్ !

**సాయికృప పొందాలంటే**

1. మన అలవాట్లన్నీ మార్చుకోవాలి.
2. ఎవరితో (అనవసరంగా) మాట్లాడకూడదు. మాట్లాడితే సాయిని గురించి మహనీయుల గురించి మాట్లాడాలి.
3. **మన అలవాట్లన్నీ క్రమబద్ధం చేసుకోవాలి**.
4. **ఎప్పుడంటే అప్పుడు, ఎక్కడంటే అక్కడ ఎవరు పెడితే వారి దగ్గర తినడం మానాలి**.
5. సినిమాలు బొత్తిగా మానాలి. సినిమాలు మానమంటే కొందరికి అదొక పిచ్చి ధోరణిగా ఉంటుంది. మరి సాయి కృప ఎలా వస్తుంది? సాయికృప ఉండే వారంతా సినిమాలు చూడడం లేదా అంటావు. వాళ్ళు రూపాయి పొందవలసిన చోట ఒక పైసా పొందుతున్నారు.
6. **నిత్యం పూజ, పారాయణ రోజూ ఒకే సమయంలో చేయాలి.** వీలున్నప్పుడు చేస్తానంటే సాయి కూడా వీలున్నప్పుడు మనవైపు చూస్తాడు.

---

7. రోజుకు 24 గంటలు. అందులో ఒక అరగంట సాయికి సమర్పించకుండా ఆయనను ఇది చెయ్యి, అది చెయ్యి అని అడగడం ఎలా వీలౌతుంది. మనం ఏమారిన క్షణంలో కూడా ఆయన మనలను రక్షించాలి. మనం మాత్రం వీలున్నప్పుడు ఆయన వైపు చూడాలి. ఇది మంచిది కాదు. పారాయణ, మననం చాలా ముఖ్యం. ఈ మననం ద్వారా మనలోని రాగ, ద్వేషాలు పలుచబడతాయి. ఇలా ఏదో ఒకటి చేస్తుంటే కొంత కొంత అభివృద్ధి ఉంటుంది.

పెసల సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

## సార్ సత్సంగం

[http://saimastersevatrust.org/Speeches/WorkIsWorship.mp3](http://saimastersevatrust.org/Speeches/WorkIsWorship.mp3)

సార్: అది నిజమే మా అమ్మ ఏడ్చి ఏడ్చి మమ్మల్ని నాశనం చేసింది. నిద్రపోయి అల్లాడుతూ ఉంటే నోట్లో ముద్ద పెడుతుంది. నోట్లో ముద్ద పెట్టి గాడిద కొడకా కూడు తినమంటే నిద్ర పోతుంటాడు అని అక్కడ పడేసి

పోతుంది మమ్మల్ని. మేమెప్పుడైనా ఒంటేలుకి లేస్తే నోట్లో ముద్ద ఉంటుంది. దాన్ని ఊసిపారెయ్యాలి.

20:15 onwards

అట్ట పెట్టిందన మాట! వాళ్లకి ఎంతసేపటికి తినేదే కానీ తిన్న తర్వాత దాని ఎఫెక్ట్ ఏమవుతుందో అనేది వాళ్లకు తెలియదు పాపం! నాకైనా ఈ ఒక్క రవ్వ తెలివైనా ఎందుకు వచ్చిందంటే భరద్వాజ మాస్టారు కాళ్ళు పట్టుకున్నాను కాబట్టి లేకపోతే నేను కూడా ఒక పశువులాగా ఉన్నా!

ప్రసాద్: సార్! నాకైతే మాత్రం మీరు చెప్పినప్పుడు ఇంకేముంది ఇవాళ నుంచి ఆచరించేస్తామనుకుంటాను. మధ్యాహ్నం గుర్తుంటుంది ఏమో సాయంత్రానికి గుర్తు లేదు. ఇప్పుడేమో చంకలు ఎగరేసుకుంటా సార్ చెప్పారు! భలే చెప్పారు అని. తర్వాత ఆచరణ మాత్రము ఉండదు సార్! Sincere గా కూడా ప్రయత్నం చెయ్యట్లేదు సార్!


**సార్:** నువ్వు sincere గా ప్రయత్నం కాదు. నువ్వు రోజూ వెంటనే ఇది విను రవ్వంత సేపు. నేను చెప్పింది, saturn గాడి సంగతి, ఆయన all pervading spirit మొత్తం వింటుంటాడు అని, మనం చేసేవన్నీ observe


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

చేస్తుంటాడు అని. మనం చిన్న తప్పు చేసిన తప్పు చేస్తామని, 24 గంటలు మనకు టైం ఇస్తే మనం అంతా waste చేసుకుంటున్నాము అని, (అతిగా) ఫుడ్ ను లోపలకి పంపించటం ద్వారా! అట్లని బిగబెట్టయ్యా కూడదు. అతి వ్యవహారం అనమాట. సాయిది కానీ వాళ్ళ మదర్ ది కానీ! అతీస్తులు అటు పొతే అటు, ఇటు పొతే ఇటు! జీరో లో నైనా ఉండాలి లేదా 101 కాడికైనా పోవాలా! అట్లుండ కూడదు వయా మీడియా గా ఉండాలా! ఎంతవరకు బాడీ ఫంక్షన్ చేయాలా ఎంత తినాలా! దానికి మితం ఉంటుంది. ప్రతివాడికి మితం ఒకళ్లు చెప్పేది కాదు. నా బాడీకి నా మితం! 4 ఇడ్లీలు తింటే కొంతమందికి త్రేన్పులు కూడా వస్తాయి. నాకు నాలుగు తింటే ఒక ప్రక్కకు కూడా చాలదు. అట్లుంటది.

నగేష్: అనిపిస్తుంది. రుచి లేకుండా ఎలా తింటాము అని.

సార్: కొన్ని రోజులు తింటే అలవాటు అయిపోతుంది. మొదట కష్టమే! మొదట కష్టమే! తినగ తినగ వేము తియ్యనగును. రుచి లేకుండా తినటం ఎట్లా అంటే తినగ తినగ వేము తియ్యనగును. తినటం ఎందుకు అసలు? బాడీ ఫంక్షన్ చెయ్యటానికే! ఇంకేమన్నా ఫంక్షన్ ఉందా దానివల్ల?

వేణు సార్: ఉంది సార్! రుచికి తినటం!

నగేష్: తినటం రుచికే సార్! శక్తి సెకండరీ సార్!

సార్: రుచి కోసం కాదు! బాడీ ని ఆక్టివ్ చేసుకోవటానికే! బాడీ ని ఆక్టివ్ చేసుకుని వర్క్ చేసుకోవటానికే ఆహారం! (సశేషం)

## మహాత్ముల వాక్యాలు

**పారాయణతో మాత్రమే తృప్తి చెందక నిత్యం పూజ చేసుకునే విధానం కూడా సత్ సంఘీయులకు అలవాటు చేయ మనవి**. మొదట అష్టోత్తరం తరువాత షోడషోపచార పూజ అలవాటు చేయండి. నేను పూజంటే అంగీకరించకుండా ఉండేవాడను. మాష్టారు నా చేత పూజ చేయించేటట్లు ఉత్సాహపరచి దాని గొప్పదనం వివరించారు. అది మొదలుకొని చేసుకొనే వాణ్ని. ఉత్తమ పుణ్య కర్మలలో దేవ, ద్విజ గురు ప్రాజ్ఞ పూజనం చెప్పబడింది. ఆ పూజ మానసిక, వాచక, కాయక పూజగా ఉంటుంది. కనీసం కాయక పూజ చేస్తుంటే అవతలి మెట్టు ఎక్కుతారు.


**ధ్యానమంటే కూర్చొని కళ్ళు మూసుకోవడమని భ్రమ పడకండి. కళ్ళు తెరుచుకుని అందరి నడుమ ఉండి చైతన్యం చేసే క్రీడ చూడడం అలవాటు చేయండి. అదే ధ్యానం.** మిగిలినదంతా గజస్నానం. ఏనుగు నదిలో శుభ్రంగా మునిగి గట్టుకు వచ్చి తన తొండముతో తన శరీరమంతా ఇసుక


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్మాస్వామి

చల్లుకుంటుంది. అలాగే ధ్యానం చేసి బయటకు రాగానే రాగ ద్వేషాలు, ఆశ ఇంకెన్నో వాటికి మన మనసులో స్థానం రానీయకూడదు.

ఆధ్యాత్మికతలో మొట్టమొదటి లక్షణం మనం అలవాటు చేసుకోవలసినది – అభయం. "అభయం, సత్వ సంశుద్ది: జ్ఞాన యోగ వ్యవస్థితి:

దానం, దమశ్చ యజ్ఞశ్చ స్వాద్యాయ స్తప ఆర్జవం"

అని భగవద్గీతలో దైవీ సంపద చెపుతూ మొదటి గుణం నిర్భయంగా జీవించడం చెపుతారు. ఆ నిర్భయం అలవరుచుకునే యత్నమే సాధన. భగవంతుడు విశ్వప్రేరణాధికుడు. విశ్వాన్ని తన ఇచ్ఛానుసారం నడిపించేవాడు. అంతా ఆయన ప్రేరణవల్లనే జరుగుతుంది." ఈ భావం తగినంత లోతుగా హృదయగతమయితే ఇక మననం చేసేదేమీ ఉండదు. ఆ పరమేశ్వరుని శక్తిని అత్యంత కుతూహలముతోను, ఆశ్చర్యముతోను గమనిస్తూ నిశ్చలంగా అలా కూర్చోనుండి పోవడమే జరిగేది. ఎవరినీ తప్పు పట్టలేము. సర్వప్రేరణాధికుని చేతిలో - అవతలి వారు కీలుబొమ్మలు మాత్రమే. సర్వేశ్వరుడు ఆడించినట్లు ఆడడం తప్ప మరేమీ చేయలేరు.

**------- సద్గురు దేవా శరణం శరణం --------**

🙏